# అమరావతిలో అభివృద్ధి పనులు ప్రారంభం

## జోన్–4లో రూ.192.52 కోట్లతో మౌలిక వసతులు

- పనులు ప్రారంభించిన సీఆర్‌డీఏ కమిషనర్
- రూ.150 కోట్లతో కరకట్ట రోడ్డు విస్తరణ
- నిధుల సమీకరణకు టౌన్‌షిప్పుల అభివృద్ధి, అమ్మకం: సీఆర్‌డీఏ కమిషనర్



పిచ్చుకలపాలెం వద్ద రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న సీఆర్డీఏ కమిషనర్ వివేక్ యాదవ్

**సాక్షి, అమరావతి:** ల్యాండ్ పూలింగ్ కింద అమరావతికి భూములిచ్చిన రైతులకు ప్రభుత్వం కేటాయించిన ప్లాట్ల అభివృద్ధికి ఏపీ క్యాపిటల్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (సీఆర్‌డీఏ) చర్యలు చేపట్టింది. రైతులకు కేటాయించిన స్థలాల్లో మౌలిక వసతులు కల్పించాలని ఇటీవల పురపాలక, పట్టణాభివృద్ధి శాఖపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆమేరకు సీఆర్‌డీఏ చర్యలు చేపట్టింది. ఇక్కడ రైతులకు కేటాయించిన ప్లాట్లను 12 జోన్లుగా విభజించగా, వాటిలో జోన్–4లోని పిచ్చుకలపాలెం, తుళ్లూరు, అనంతవరం గ్రామాల్లో ఉన్న ప్లాట్లలో పనులు ప్రారంభించారు. సోమవారం పిచ్చుకలపాలెం వద్ద రహదారి నిర్మాణాన్ని సీఆర్‌డీఏ కమిషనర్ వివేక్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎల్పీఎస్ ప్లాట్లను పూర్తి కమర్షియల్ విధానంలో అభివృద్ధి చేస్తామని చెప్పారు. జోన్–4లో మొత్తం 1358.42 ఎకరాల్లో 4,551 ప్లాట్లను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. రూ.192.52 కోట్లతో రహదారులు, వంతెనలు, తాగు నీటి సరఫరా వ్యవస్థ, వరద నీటి కాలువలు, మురుగునీటి వ్యవస్థ, మురుగునీటి శుద్ధి కేంద్రాలు (ఎస్టీపీలు) వంటి మౌలిక వసతులు కల్పిస్తామని తెలిపారు. రైతులు కోరుకున్న విధంగా ప్లాట్లను తీర్చిదిద్దుతామని వివరించారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌డీఏ అదనపు కమిషనర్ షేక్ అలీంబాషా, చీఫ్ ఇంజినీర్లు టి.ఆంజనేయులు, సీహెచ్ ధనుంజయ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### శరవేగంగా అభివృద్ధి పనులు

ప్రభుత్వ ఆదేశాల మేరకు సీఆర్‌డీఏ అమరావతిలో దశలవారీగా అభివృద్ధి పనులు చేపట్టింది. రైతులకు ఇచ్చిన ప్లాట్లతో పాటు ఇతర అభివృద్ధి కార్యక్రమాలను శరవేగంగా చేపడుతోంది. అసెంబ్లీ, సచివాలయాలకు వెళ్లేందుకు ప్రధాన మార్గమైన కృష్ణా నది కరకట్ట రోడ్డును రూ.150 కోట్లతో విస్తరిస్తున్నారు. సీడ్ యాక్సెస్ రోడ్డును పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, అఖిల భారత సర్వీసు అధికారులు, ఇతర ప్రభుత్వ సిబ్బంది నివాస సముదాయాల పనులు దాదాపు పూర్తయ్యాయి. నవంబర్ నాటికి వీటిని అందుబాటులోకి తెచ్చేలా పనులు చేస్తున్నారు. అభివృద్ధి పనులకు అవసరమైన నిధుల సమీకరణకు చర్యలు చేపట్టామని వివేక్ యాదవ్ తెలిపారు. నిబంధనలకు లోబడి అమరావతి ప్రాంతంలో టౌన్‌షిప్‌లను అన్ని వసతులతో అభివృద్ధి చేసి ప్లాట్లను ఆన్‌లైన్ వేలం ద్వారా విక్రయిస్తున్నట్లు చెప్పారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం అభివృద్ధి పనులు చేపట్టి పూర్తిచేస్తామన్నారు. రైతులకు కౌలు డబ్బును కూడా సకాలంలో చెల్లిస్తున్నట్లు వివరించారు.

# అమరావతిలో రూ.192 కోట్లతో పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న సీఆర్డీఏ కమిషనర్ వివేక్‌యాదవ్

తుళ్లూరు, జూలై 4: హైకోర్టు తీర్పునకు కట్టుబడి రాజధాని అమరావతిలో దశల వారీగా అభివృద్ధి పనులు జరుగుతాయని సీఆర్డీఏ కమిషనర్ వివేక్ యాదవ్ తెలిపారు. సోమవారం రాజధాని గ్రామం దొండపాడు పరిధిలోని పిచుకలపాలెం రెవెన్యూలో రూ.192.52 కోట్లతో జోన్-4 అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఈ జోన్‌లో 63 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం జరగనుంది. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ భవనాలు, ఐఏఎస్, ఐపీఎస్‌ల భవనాల తుది దశ పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. మొత్తం 12 జోన్లలోని ఎల్పీఎస్ లే అవుట్లలోని రైతుల ప్లాట్లను దశల వారీగా అభివృద్ధి చేస్తామన్నారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమించి పనులు చేసుకుపోతామని తెలిపారు. భూమిలేని నిరుపేదలకు పింఛన్ మార్చి, ఏప్రిల్, మే, జూన్ నెలలకు ఇవ్వాల్సి ఉందన్నారు. తొలుత మార్చినెల పింఛన్ విడుదల చేస్తామన్నారు. కొన్ని కోర్టులో పరిధిలో, మరికొన్ని టైటిల్స్ విషయం తేలాల్సి ఉన్నందున అసైన్డ్ రైతులకు కౌళ్లు జమ కాలేదన్నారు. సమస్యలు లేనివారికి కౌలు అందజేశామని చెప్పారు. కాగా, అసైన్డ్ రైతు పులి చిన్నా కమిషనర్ కాళ్లు పట్టుకునేందుకు యత్నించి తనకు కౌలు రావడం లేదని తెలిపారు.

# అమరావతిలో మౌలిక వసతులు

- నిధులు సమకూర్చుకోవడానికి టౌన్ షిప్ ఏర్పాటు చేసి ప్లాంట్ల ఇ-వేలం
- అభివృద్ధి పనులకు భూమిపూజలో సిఆర్‌డిఎ కమిషనర్ వివేక్ యాదవ్



పిచ్చుకలపాలెం వద్ద జోన్-4లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న సిఆర్‌డిఎ కమిషనర్ వివేక్ యాదవ్

ప్రజాశక్తి- తుళ్లూరు (గుంటూరు జిల్లా)

అమరావతి రాజధాని నిర్మాణానికి భూము లిచ్చిన రైతుల ప్లాట్లలో మౌలిక వసతులు కల్పించి వారి జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు కృషి చేస్తున్నామని సిఆర్‌డిఎ కమిషనర్ వివేక్ యాదవ్ తెలిపారు. రాజధాని అభివృద్ధి పనులకు నిధులు సమకూర్చుకునేందుకు మంగళగిరి మండలంలోని నౌలూరు టౌన్ షిప్ తరహాలో అమరావతిలోనూ టౌన్ షిప్ అభివృద్ధి చేసి ఇ-వేలం ద్వారా ప్లాట్ల అమ్మకాలు జరుపుతామన్నారు. జోన్-4 లో అభివృద్ధి పనుల కల్పనలో భాగంగా సోమవారం ఆయన పిచ్చుకలపాలెం, తుళ్లూరు, అనంతవరంలోని లే అవుట్లలోని ప్లాంట్లల రహదారుల నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. పిచ్చుకలపాలెం వద్ద కార్యక్రమం అనంతరం కమిషనర్ మాట్లాడుతూ లే అవుట్లలో తాగునీరు, రోడ్లు, విద్యుత్తు, మురుగునీటి పారుదల లాంటి మౌలిక సౌకర్యాలు కల్పిస్తా మన్నారు. నిర్మాణ పనుల బాధ్యతను బెంగళూర్‌కు చెందిన బిఎస్‌ఆర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇండియా లిమిటెడ్ సంస్థకు అప్పగించామని తెలిపారు. రూ.192.52 కోట్ల వ్యయంతో 63.43 కిలోమీటర్ల మేర అంతర్గత రహదారుల నిర్మిస్తామన్నారు. జోన్-4లో 1358.42 ఎకరాల్లో 4,551 ప్లాట్లలో అభివృద్ధి పనులు ప్రస్తుతం చేపడుతున్నామని తెలిపారు. రాజధానిలోని మొత్తం 12 జోన్‌ల్లోనూ అభివృద్ధి పనులు చేపడతామన్నారు. కృష్ణా నది కరకట్ట రహదారిని రూ.150 కోట్లతో అభివృద్ధి చేసి విశాలంగా తీర్చి దిద్దుతున్నామని తెలిపారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ భవన సముదాయాల వద్ద పనులు జరుగుతున్నాయన్నారు. రైతులకు కౌలు, భూమిలేని నిరుపేదలకు జీవన భృతి చెల్లింపునకు చర్యలు తీసుకుంటామన్నారు. విచారణ పరిధిలోలేని అసైన్డ్ భూములకు కౌలు చెల్లిస్తామని తెలిపారు. అసైన్డ్ రైతులకు పెండింగ్ కౌలును తక్షణమే చెల్లించాలని ఈ సందర్భగా అసైన్ రైతు పులి చిన్నా అనే రైతు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిఆర్‌డిఎ అదనపు కమిషనర్ షేక్ అలీం, చీఫ్ ఇంజినీర్లు టి.ఆంజనేయులు, సిహెచ్.ధనుంజయ్, జాయింట్ డైరెక్టర్ టి.చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సాయిబాబు పాల్గొన్నారు.

# అమరావతిలో ఎల్పీఎస్ పనులు ప్రారంభం

- రూ.193 కోట్లతో మొదలుపెట్టిన సీఆర్డీఏ కమిషనర్

ఈనాడు, అమరావతి: రాజధాని అమరావతిలో భూసమీకరణ ప్రాంతంలో అభివృద్ధి పనులకు(ఎల్పీఎస్ ప్రాజెక్టు) సోమవారం సీఆర్డీఏ అధికారులు శ్రీకారం చుట్టారు. రూ. 192.52 కోట్లతో జోన్-4లోని తుళ్లూరు మండలం పిచ్చుకలపాలెం సమీపంలోని ప్లాట్లలో పనులను సీఆర్డీఏ కమిషనర్ వివేక్ యాదవ్ లాంఛనంగా ప్రారంభించారు. జోన్-4లోని పిచ్చుకలపాలెం, అనంతవరం, తుళ్లూరు గ్రామాల్లోని కొన్ని ప్రాంతాలు దీని పరిధిలోకి వస్తాయి. ఇందులోని 1,358.42 ఎకరాల్లో విస్తరించిన మొత్తం 4,551 ప్లాట్లలో మౌలిక వసతులను అభివృద్ధి చేస్తున్నారు. రూ.192.52 కోట్లతో తొలుత 63.45 కి.మీ. నిడివితో రెండు వరుసల రహదారులను నిర్మించనున్నారు. తర్వాత ఒక్కొక్కటి 115.14 కి.మీ. నిడివి చొప్పున వర్షపునీటి మళ్లింపు కాలువలు, నీటి సరఫరా లైన్లను ఏర్పాటుచేస్తారు. మురుగునీటి శుద్ధికి 19 ఎంఎల్డీ సామర్థ్యమున్న ఎస్టీపీలు రానున్నాయి. రహదారుల నిర్మాణంతోపాటు అన్ని పనులకు రూ.622.87 కోట్లు ఖర్చవుతుందని అంచనా. భూములు, ప్లాట్ల వేలం ద్వారా ఆర్థికంగా బలోపేతమవడానికి కృషి చేస్తున్నామని సీఆర్డీఏ కమిషనర్ తెలిపారు.



తుళ్లూరు మండలం పిచ్చుకలపాలెం వద్ద రాజధాని జోన్-4లో మౌలిక వసతుల కల్పన పనులకు శంకుస్థాపన చేస్తున్న సీఆర్డీఏ కమిషనర్ వివేక్‌యాదవ్

ఎసైన్డ్ రైతుల సమస్యలు, కౌలు విషయమై ఉద్దండరాయునిపాలెం గ్రామానికి చెందిన ఎసైన్డ్ రైతు, దళిత ఐకాస నాయకుడు పులి చిన్నా కమిషనర్‌కు విన్నపమిచ్చారు. సత్వరం పరిష్కరించాలని అర్థిస్తూ కాళ్లు పట్టుకున్నారు. దీనిపై దృష్టి పెడతానని వివేక్ యాదవ్ హామీనిచ్చారు.

ఆంధ్రప్రభ

# అమరావతిలో వేగంగా అభివృద్ధి పనులు

- ఎల్పీఎస్ అభివృద్ధి పనులకు ఏపీ సీఆర్డీఏ శ్రీకారం
- జోన్-4లో మౌలిక వసతులకు భూమి పూజ చేసి ప్రారంభించిన సీఆర్డీఏ కమిషనర్



కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభిస్తున్న
ఏపి సీఆర్డీఏ కమిషనర్ వివేక్ యాదవ్

**తుళ్ళూరు జూలై 04, (ప్రభ న్యూస్) :** అమరావతి రాజధాని అభివృద్ధికి భూములు ఇచ్చిన రైతులకు ఏపీసీఆర్డీఏ కేటాయించిన ప్లాట్లలో మౌలిక సదుపాయాలను కల్పించి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు కృషిచేస్తున్నామని సంస్థ కమిషనర్ వివేక్ యాదవ్ పేర్కొన్నారు. జోన్-4 మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా పిచ్చుకలపాలెం, తుళ్ళూరు, అనంతవరం గ్రామాలలోని భూ సమీకరణ పద్ధతి(ఎల్పీఎస్) లే అవుట్లలోని రహదార్ల నిర్మాణ పనులకు సోమవారం ఆయన పిచ్చుకలపాలెం వద్ద భూమిపూజ చేసి ప్రారంభించారు. ఎల్పీఎస్ లే అవుట్లో ప్లాట్ల అభివృద్ధికి ముఖ్య మైన మౌలిక సదుపాయాలైన రహదార్లు, వంతెనలు, తాగునీటి సరఫరా, వరద నీటి కాలవలు, మురుగునీటి కాలవల వ్యవస్థ, మురుగునీటి శుద్ధి కర్మాగారాలు(ఎస్టీపీ), పచ్చదనం పెంపకం లాంటి అభివృద్ధి పనులు జరిపి భూములిచ్చిన రైతులకు అభ్యున్నతికి చక్కటి తోడ్పాటునందిస్తున్నామన్నారు. ఈ మొత్తం నిర్మాణ పనుల అభివృద్ధి ఒప్పందాన్ని బీఎస్ఆర్ ఇన్ఫ్రాటెక్ ఇండియా లిమిటెడ్, బెంగుళూరు వారు చేపడుతున్నారని వివరించారు.

**ఎల్పీఎస్ అభివృద్ధి పనులు ఇలా..**

జోన్-4 ఎల్పీఎస్లోని ప్లాట్లను అభివృద్ధి పరచేందుకు రూ. 192.52 కోట్లతో అంతర్గత రహదార్ల, మౌలిక సదుపాయాల నిర్మాణపు పనులు జరుగుతాయని వివరించారు. రాజధాని బృహత్తర ప్రణాళికలో భాగంగా జోన్-4 నిర్మాణపు పనుల వలన 1358.42 ఎకరాలలో మొత్తం 4,551 ప్లాట్లలో మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు.

రాజధాని అమరావతిలో ఏపీసీఆర్డీఏ దఫాల వారీగా చేపట్టిన అభివృద్ధి పనులను శరవేగంగా జరుపుతున్నామని కమిషనర్ వివేక్ యాదవ్ వెల్లడించారు. రైతులు అందించిన భూములకు సంబంధించి మొత్తం 12 ఎల్పీఎస్ జోన్లను అభివృద్ధి చేస్తున్నామన్నారు. రాజధానికి ప్రధాన రహదారి కృష్ణానది కరకట్ట రహదారిని రూ. 150 కోట్లతో విస్తరణ చేసి విశాలమైన రవాణా మార్గంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ క్వార్టర్ల అభివృద్ధి పనులను ప్రత్యక్షపర్యవేక్షణలో వేగంగా జరుపుతున్నామన్నారు. ఇదే సమయంలో ఏపీసీఆర్డీఏ అమరావతి నగరంలో చేపట్టనున్న అభివృద్ధి పనులకు డబ్బును సమకూర్చుకునేందుకు అమరావతి టౌన్షిప్ వంటి వాటిని అభివృద్ధి చేసుకొని ఇ-ఆక్షన్ ద్వారా ప్లాట్లను అమ్మకాలు జరుపుతుందన్నారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశాలను అనుసరిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఏపిసీఆర్డీఏ అదనపు కమిషనర్ షేక్ అలీం బాషా, ఛీఫ్ ఇంజినీర్లు టి. అంజనేయులు, సీహెచ్. ధనుంజయ, జాయింట్ డైరెక్టర్(ఓఎం) టి. చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి. సాయిబాబు, జోనల్ జాయింట్ డైరెక్టర్ కె. ధనుంజయరెడ్డి, ఫైనాన్స్ డైరెక్టర్ బి. శ్రీనివాస్, ప్రిన్సిపల్ ప్లానర్ ఆర్. నాగేశ్వరరావు, జోనల్ జాయింట్ డైరెక్టర్ ఎ. అజయ్కుమార్, ఎస్ఇలు ఎం. గణేష్బాబు, డి. శ్రీనివాస్, డి. వేణుగోపాల్, అమరావతి స్మార్ట్ సిటీ - కమ్యూనికేషన్స్ జాయింట్ డైరెక్టర్ మాక్ జిలాని, ఐటీ ప్రాజెక్ట్ మేనేజర్ పి. అజయ్, ఇఇ ఆర్. హనుమంత్ రెడ్డి, డిఈ బి. శ్రీధర్, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

Date: 05/07/2022, Edition: Guntur, Page: 8
Source : https://epaper.prabhanews.com/

# Foundation laid for ₹192 cr works at CRDA layout

HANS NEWS SERVICE
GUNTUR

AP Capital Region Development Authority Commissioner Vivek Yadav said that he will improve infrastructure at the plots allotted by the CRDA to the farmers, who gave their lands for capital city development.

He laid foundation stone for the construction of roads, side drains, storm water drains, culverts and bridges to provide water facility at a cost of Rs 192.52 crore at Pichikalapalem, and for the development of greenery at CRDA plots in Anantavaram, Pichikalapalem and Tulluru under Land Pooling System (LPS) layouts in Guntur district on Monday.

Speaking on this occasion, Vivek Yadav assured of taking steps to improve the standard of living of the farmers, who gave their lands for the development of State capital Amaravati. BSR Infra Tech India Ltd, Bangalore will execute the works and infrastructure development works picked up in Amaravati. He said they are developing 12 LPS zones with the lands given by the farmers for the development of capital Amaravati.

Replying to a question, the Commissioner said that they are selling plots at Amaravati Township at Navuluru to take up development works in the capital and spending the funds for the development works and added that following orders of the High Court, they have taken up development works in Amaravati.

AP CRDA Additional Commissioner Shaik Aleem Basha, chief engineers T Anjaneyulu and Ch Dhanunjeya, Joint Director T Chiranjeevi, Special Deputy Collector P Saibabu, finance director Srinivas, principal planner Nageswara Rao were among those present.



AP CRDA Commissioner Vivek Yadav laying foundation for development works at Pichikalapalem on Monday

**SRI RAMALAYAM**
Y.Kothapalli(V), Simhadripuram(M)
Kadapa District

e-Procurement Tender
NIT No. P1/COE/717/2020-10 Dt: 15.12.2020
Tenders are invited through e-Procurement (www.apeprocurement.gov.in) for Re-Construction of Temple. For details visit https://tender.apeprocurement.gov.in
-Chairman

# Amaravati development works begin



PNS ■ VIJAYAWADA

The ground-breaking ceremony in Zone-4 for infrastructure development was carried out by APCRDA Commissioner Vivek Yadav on Monday. As part of the infra development, laying of roads was started in Picchukalapalem, Thullur and Ananthavaram villages in the LPC layouts. The APCRDA Commissioner said that APCRDA was working to improve the living standards of the farmers who have given land for the development of Amaravati, by providing infrastructure in the plots allotted by APCRDA. He added that APCRDA would develop townships like Amaravati and sell plots through e-auction to raise money for the development works to be undertaken in Amaravati city. Arrange ments would also be made to provide annuity to the Amaravati farmers quickly. He made it clear that APCRDA was carrying out development works following the orders of the State High Court.

# Amaravati development...

*Continued from page 3*

He said that the important infrastructure for the development of plots in the LPS layout such as roads, bridges, drinking water supply, flood water canals, sewage canal system, sewage treatment plants (STP), greening etc., would be set up to support the farmers. BSR Infratech India Limited, Bengaluru, was undertaking the development contract for the entire construction work.Commissioner Vivek Yadav briefed that the development of plots in Zone-4 LPS, construction of internal roads and infrastructure would be done at a cost of Rs192.52 crore. Infrastructure development works had been undertaken in a total of 4,551 plots in 1,358.42 acres due to the construction works of Zone-4 as part of the Capital Master Plan.